www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 2 జూన్ 2024
5
ఏలూరు




ఓపెన్ స్కూల్ ఎగ్జామ్స్ ప్రారంభం

ఏలూరు సిటీ : ఏలూరు జిల్లాలో ఓపెన్ స్కూల్ ఎగ్జామినేషన్స్ శనివారం నుంచి ప్రారంభమయ్యాయని దానికి సంబంధించి అన్ని సెంటర్లలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ అధికారి శ్రీకాంత్ తెలిపారు. ఏలూరు జిల్లా శనివారప్పేట గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో శ్రీకాంత్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా పదో తరగతి, ఆదేవిధంగా ఓపెన్ ఎగ్జామ్స్ ద్వారా 12 సెంటర్లలో పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. పదో తరగతి విద్యార్థులకు ఐదు సెంటర్లు, ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఏడు సెంటర్లు ఏర్పాటు చేశామని చెప్పారు. పదో తరగతి విద్యార్థులు 720 మంది, ఇంటర్మీడియట్ విద్యార్థులు 1090 మంది పరీక్షలకు ఎన్‌రోల్ చేసుకున్నారని చెప్పారు. పరీక్షలు రాసే విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ప్రయివేట్ పాఠశాలల యాజమాన్యాలు ప్రవేశపెట్టే ప్రలోభాలకు లోను కాకుండా పిల్లలు చక్కగా ప్రభుత్వ సెలవు దినాల్లో చదివించుకుంటూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు.

ఖరీఫ్‌కు వేళాయే..!

- ◆పంట కాలువలకు సాగునీరు విడుదల ◆తొలిరోజు 500 క్యూసెక్కుల నీరు దిగువకు
- ◆ఆధునికీకరణ లేమితో సాగునీరు పారేందుకు ఆటంకాలు ◆రెండో వారంలోనైనా నారుమడులు పడేనా?
- ◆రెండు జిల్లాల్లో మూడున్నర లక్షల ఎకరాల్లో వరిసాగు ◆కౌలురైతులకు రుణాలిచ్చి ఆదుకునేనా?



విజ్జేశ్వరం వద్ద కాల్వలకు నీరు విడుదల చేస్తున్న ఇరిగేషన్ అధికారులు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ఖరీఫ్ సాగుకు సమయం ఆసన్నమైంది. గోదావరి నుంచి పంట కాలువలకు ఇరిగేషన్ అధికారులు శనివారం సాగునీటిని విడుదల చేశారు. ముందుగా ప్రకటించిన ప్రకారమే జూన్ ఒకటో తేదీన సాగునీటి విడుదల జరిగింది. తొలిరోజు 500 క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు నిడదవోలు ఇఇ ఎం.దక్షిణ మూర్తి తెలిపారు. వారంరోజుల్లో కాలువల శివారు ప్రాంతాలకు నీరు చేరనుంది. మరోపక్క నైరుతి పవనాలు కేరళను తాకడంతోపాటు ఆ ప్రభావం రాష్ట్రంలోనూ కన్పిస్తోంది. శనివారం ఒక్కసారిగా వాతావరణంలో మార్పులు చోటుచేసుకున్నాయి. చల్లనిగాలులు వీయడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల్లో ఖరీఫ్‌లో మూడున్నర లక్షలకుపైగా ఎకరాల్లో రైతులు వరిసాగు చేసేందుకు సమాయత్తమయ్యారు. అందుకు సంబంధించిన విత్తనాలు సైతం రైతులు సిద్ధం చేసుకున్నారు. ఖరీఫ్‌కు సంబంధించి రాయితీ విత్తనాలు, ఎరువులు సైతం అన్నీ సిద్ధంగా ఉన్నాయని వ్యవసాయాధికారులు ఇప్పటికే ప్రకటించారు. దీంతో ఇక ఖరీఫ్ సాగు చేపట్టడమే మిగిలింది. ముందస్తు సాగులో భాగంగా జూన్ ఒకటిన ప్రభుత్వం సాగునీటి విడుదలకు శ్రీకారం చుట్టింది. ప్రణాళిక ప్రకారమే నీటి విడుదల జరిగినా ముందస్తు సాగు సాగేనా అనే మీమాంస నెలకొంది. పంట కాలువలకు పూర్తిస్థాయిలో నీరు చేరేసరికి వారం రోజుల వరకూ పట్టే అవకాశం ఉంది. దీంతో జూన్ రెండో వారంలోనైనా రైతులు నారుమడులు వేస్తారా అనే చర్చ నడుస్తోంది. ప్రతియేటా జూన్ నెలాఖరు వరకూ నారుమడులు ప్రారంభించని పరిస్థితి నెలకొంది. దీంతో ఖరీఫ్ సాగు ఆలస్యం కావడం, ఆ ప్రభావం రబీ సాగుపై పడటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో అపరాలు వంటి మూడోపంట పూర్తిగా కనుమరుగైంది. ఖరీఫ్ నారుమడులు సకాలంలో పడితేనే రబీ పంట సైతం సకాలంలో ఇంటికి చేరుతుంది. ముందస్తు సాగుపై రైతులకు అవగాహన కల్పించడంలో అధికారులు సఫలమవుతారా.. లేక వదిలేస్తారా వేచిచూడాలి. ఖరీఫ్ నారుమడులు సకాలంలోనే వేస్తేనే రైతులకు సైతం మేలు జరిగే అవకాశం ఉంది.

ఆధునికీకరణ లేమితో తీవ్ర ఆటంకాలు

పంటకాలువలు ఎక్కడికక్కడ మెరకతేరిపోయాయి. డెల్టా ఆధునికీకరణ పనులను ప్రభుత్వం పూర్తిగా పక్కన పెట్టేసింది. దీంతో కాలువల నిండా గుర్రపుడెక్క, తూడు పేరుకుపోయింది. దీంతో సాగునీరు కిందకు వేగంగా పారని పరిస్థితి నెలకొంది. శివారు పొలాలకు సాగు నీరు పూర్తిస్థాయిలో చేరేసరికి చాలా రోజులు పట్టే పరిస్థితి కన్పిస్తోంది. గడిచిన ఐదేళ్లుగా డెల్టా ఆధునికీకరణ పనులకు సంబంధించి ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదు. ప్రతియేటా రూ.300 నుంచి రూ.400 కోట్లకు సంబంధించిన పనులకు ప్రతిపాదనలు పంపడం, ప్రభుత్వం వాటిని ఆమోదించకపోవడం పరిపాటిగా మారింది. దీంతో ప్రతియేటా రైతులు తుపాన్లు, వర్షాలకు తీవ్ర పంటనష్టం చవిచూస్తున్నారు. నారుమడుల దశలోనే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గోదావరి డెల్టా రైతుల పట్ల ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తుందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

కౌలు రైతులకు రుణాలిచ్చేనా..?

రెండు జిల్లాల వ్యవసాయ సాగులో 70 శాతానికిపైగా కౌలురైతులే సాగు చేస్తున్నారు. దాదాపు మూడు లక్షల మంది కౌలురైతులు ఉన్నట్లు లెక్కలు చెబుతున్నాయి. కౌలుకార్డుల వితరణలోగాని, బ్యాంకుల నుంచి పంటరుణాల మంజూరులోగాని కౌలురైతులకు తీరని అన్యాయం జరుగుతోంది. రెండు జిల్లాల్లోనూ పట్టుమని లక్షా 30 వేల మంది రైతులకు కూడా కౌలుకార్డులు ఇవ్వడం లేదు. ఇచ్చినవారిలో 20 శాతం మందికి కూడా పంట రుణాలు అందించని పరిస్థితి నెలకొంది. దీంతో కౌలురైతులు పంట పెట్టుబడుల కోసం నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రయివేటు వడ్డీ వ్యాపారుల కబంధ హస్తాల్లో చిక్కుకుని విలవిల్లాడిపోతున్నారు. ఈ ఏడాదైనా కౌలురైతులకు సకాలంలో పంటరుణాలిచ్చి ఆదుకోవాలని అంతా కోరుతున్నారు.

కానిచ్చేశారు..!


సాదాసీదాగా జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం

వ్యవసాయం, విద్య, తాగు, సాగునీటి అంశాలే ఎజెండా

కోడ్ నేపథ్యంలో సమావేశానికి ఉన్నతాధికారులు దూరం

వ్యవధి, ప్రణాళిక ప్రకారమే సమావేశం నిర్వహణ

ఈ ప్రభుత్వ హయాంలో ఇదే ఆఖరి సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న జెడ్‌పి ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ఎన్నికల కోడ్ నేపథ్యంలో శనివారం జరిగిన ఉమ్మడి జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం సాదాసీదాగా సాగింది. కలెక్టర్, జెసి వంటి జిల్లా ఉన్నతాధికారులెవ్వరూ హాజరుకాలేదు. మంత్రులు, ఎంపీలు, ఎంఎల్‌ఎలు సైతం ఏ ఒక్కరూ రాలేదు. జెడ్‌పి ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ అధ్యక్షతన జరిగిన సమావేశానికి జిల్లా, మండల పరిషత్ సభ్యులు మాత్రమే హాజరయ్యారు. ఈ ప్రభుత్వ హయాంలో జరిగే ఆఖరి జిల్లా పరిషత్ సమావేశం ఇదే. తర్వాత జరిగే సమావేశం కొత్త ప్రభుత్వ పాలనలోనే జరగనుంది. గతంలో జిల్లా ప్రగతి, ఖర్చులకు సంబంధించిన జిల్లా పరిషత్ అధికారులు పుస్తకాలు ముద్రించి సభ్యులకు, మీడియాకు అందించేవారు. పుస్తకాల అందజేత జెడ్‌పి అధికారులు పూర్తిగా తిలోదకాలు ఇచ్చేశారు. దీంతో ఏ రంగంలో ఎంత ఖర్చు పెట్టారు. ఈ కాలంలో ఏ పనులు చేశారో కూడా ఏ ఒక్కరికీ తెలియని పరిస్థితి నెలకొంది. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో ఎజెండాను కూడా పరిమితం చేశారు. వ్యవసాయం, విద్య, తాగు, సాగునీరు, విద్యుత్ అంశాలపైనే చర్చలు సాగాయి. పలువురు సభ్యులు స్కూళ్లలో జరిగే నాడు-నేడు పనులు, తాగునీటికి సంబంధించిన ఇబ్బందులను లేవనెత్తారు. వ్యవసాయ ప్రణాళికను అధికారులు సభకు వివరించారు. సభ్యులు అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానాలిచ్చారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ నేపథ్యంలో సమావేశం సాదాసీదాగా జరిగినప్పటికీ, కొంతకాలంగా జెడ్‌పి సర్వసభ్య సమావేశం తన ప్రాభవాన్ని కోల్పోయింది. మంత్రులు, ఎంఎల్‌ఎలు, ఎంపీలు పాల్గొని జిల్లా సమస్యలపై ప్రధానంగా చర్చించి నిర్ణయం తీసుకోవడంతోపాటు ముఖ్యమైన అంశాలపై తీర్మానాలు చేసేవారు. గడిచిన మూడేళ్లలో ఒకటి, రెండు సమావేశాలు మాత్రమే కొంత మెరుగ్గా జరిగాయి. తర్వాత ఒకరిద్దరు ఎంఎల్‌ఎలు మినహా, మిగిలిన వారు సమావేశాలకు రావడం మానేశారు. జిల్లాల విభజన నేపథ్యంలో మూడు జిల్లాలు ఏలూరు, పశ్చిమ, తూర్పుగోదావరి జిల్లాల కలెక్టర్లు హాజరు కావాల్సి ఉన్నప్పటికీ ఏలూరు జిల్లా కలెక్టర్ మాత్రం పూర్తిస్థాయిలో, ఒకటి, రెండుసార్లు పశ్చిమ కలెక్టర్ మాత్రమే హాజరయ్యారు. తూర్పుగోదావరి జిల్లా నుంచి కలెక్టర్ ఒక్కసారీ హాజరుకాని పరిస్థితి నెలకొంది. అధికారులు హాజరు కాకపోవడంపై సభ్యులు అనేకసార్లు నిలదీశారు. మూడు నెలలకోసారి సమావేశం నిర్వహించాల్సిన నిబంధన నేపథ్యంలోనే శనివారం జెడ్‌పి సర్వసభ్య సమావేశం నిర్వహించినట్లు తెలుస్తోంది. ఈ కార్యక్రమంలో జెడ్‌పి సిఇఒ కెఎస్-ఎస్.సుబ్బారావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ నిర్వీర్య యత్నాలను తిప్పికొట్టండి

కూలీలకు ఎపి వ్యకాస రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ.రవి పిలుపు

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను తిప్పికొట్టాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ.రవి పిలుపునిచ్చారు. దశలవారీగా ఉపాధి పనుల్లో పలు ఆంక్షలు పెడుతూ గ్రామీణ కూలీలకు కేంద్ర ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తుందన్నారు. శనివారం మాదేపల్లిలో ఉపాధి హామీ కూలీలను సంఘ నేతలు కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ ఉపాధి హామీ పనులకు కేటాయింపులు తగ్గిస్తూ, ఆంక్షలు పెంచడం ద్వారా గ్రామీణ పేదల పొట్ట కొడుతుందన్నారు. అంబాని, అదానీ వంటి వంద కార్పొరేట్ కంపెనీలకు మాఫీ చేసిన రూ.12 లక్షల కోట్లతో దేశంలో ఉన్నటు వంటి 30 కోట్ల మంది గ్రామీణ పేదలకు సంవత్సరానికి వంద రోజులు చొప్పున ఐదు సంవత్సరాలు ఉపాధి పనులు కల్పించొచ్చని తెలిపారు. కార్పొరేట్లకు లక్షల కోట్లు మాఫీ చేస్తున్న కేంద్ర ప్రభుత్వం గ్రామీణ పేదలకు బడ్జెట్ కేటాయింపుల్లో కోతలు విధించడం అన్యాయమని విమర్శించారు. కనీస వేతనం రోజుకు రూ.600 ఉండాలని సుప్రీంకోర్టు ఆదేశించినా ఉపాధి కూలీలకు మాత్రం నేటికీ రూ.176 మాత్రమే కనీస వేతనంగా చెల్లిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ కూలీలకు కనీస వేతనం 600కు పెంచాలని, పని దినాలను 200 రోజులు కల్పించాలని, గ్రామీణ పేదలతోపాటు పట్టణ పేదలకూ ఈ చట్టాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసిలకు ప్రభుత్వం పంపిణీ చేసిన పట్టాలను పెత్తందారులు, భూస్వాములు అనుభవిస్తున్నారని, ఆ భూములు పట్టాదారులకే అప్పగించాలని, లేనిపక్షంలో భూస్వాధీనోద్యమం చేపడతామని ప్రకటించారు. ఉపాధి హామీ పనులను పర్యవేక్షిస్తున్న సైట్ సూపర్‌వైజర్లకు గతంలో ఇన్సెంటివ్ రూపంలో ఆదాయం లభించేదని, దాన్ని రద్దు చేసి తీరని అన్యాయం చేశారని సిఐటియు నాయకులు జె.గోపీ విమర్శించారు. ఉపాధి హామీ కూలీలకు పని ప్రదేశంలో కనీస సౌకర్యాలను కల్పించాలని, ప్రయాణ ఛార్జీలను కూడా చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణ ప్రాంత పేదలకు కూడా ఉపాధి హామీ పనులను చూపాలని కోరారు.



నిడమర్రు మండలంలో...



ఏలూరు : మాదేపల్లిలో..

నిడమర్రు: ఉపాధి కూలీలకు పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలైన టెంట్, తాగునీరు, మజ్జిగ, మెడికల్ కిట్లు ఏర్పాటు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ డిమాండ్ చేశారు. శనివారం నిడమర్రు, అడవికొలను, పెదనింద్రకొలను తదితర గ్రామాల్లో ఉపాధి హామీ పని ప్రదేశాల్లో వ్యవసాయ కార్మిక సంఘం నేతలు పర్యటించారు. ఉపాధి కూలీలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ సుమారు 40 నుండి 45 డిగ్రీల ఉష్ణోగ్రతల్లో ఉపాధి హామీ కూలీలు పని చేస్తున్నారన్నారు. ఎండ తీవ్రత రోజురోజుకీ పెరుగుతున్నా ఉపాధి కూలీలకు తాగునీరు, మజ్జిగ పంపిణీ చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పని ప్రదేశాల్లో టెంట్లు ఏర్పాటు చేయాల్సి ఉన్నా అధికారులు స్పందించకపోవడం దారుణమన్నారు. ఆన్‌లైన్ యాప్ తీసుకురావడం వల్ల కూలీలకు పని ఒకచోట, ఫొటోలు మరోచోట తీయడంతో పని ఆలస్యమవుతుందని తెలిపారు. నిరక్షరాస్యులైన ఉపాధి కూలీలకు ఫొటో ఆన్‌లైన్ సిస్టమ్ తీసుకురావడం సిగ్గుచేటన్నారు. కూలీలకు పే స్లిప్‌లు ఇవ్వకపోవడంతో రోజువారీ కూలి ఎంత పడుతుందో తెలియక కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం రూ.మూడొందలు వేతనం ఇస్తామని ఆర్భాటపు ప్రచారం చేయడం తప్ప కనీసం రూ.200 కూడా రావడం లేదని కూలీలు వాపోతున్నారన్నారు. వేతన బకాయిలు సైతం సకాలంలో విడుదల చేయకపోవడం దారుణమని విమర్శించారు. ఉపాధి హామీ పనుల్లో పంట కాలవలు, చెరువుల్లో పూడిక తీయడం వంటి పనులను కేంద్ర ప్రభుత్వం నిలిపివేయడం అంటే ఉపాధి హామీ పనులకు గండి కొట్టడమేనన్నారు. దీనిపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పునరాలోచన చేయాలని డిమాండ్ చేశారు. నేత జి.సత్యనారాయణ మాట్లాడుతూ పనిలో మార్పుల వల్ల కూలీలకు తీవ్రమైన నష్టం జరుగుతుందన్నారు. అవసరమైన పనిముట్లను వెంటనే ఇవ్వాలని కోరారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళన పోరాటాలకు సన్నద్ధమవుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

కలిదిండి: 200 రోజులు ఉపాధి హామీ పనులు చూపాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శేషపు మహంకాళిరావు కోరారు. మండలంలోని మూలలంకలో ఉపాధి పని ప్రదేశాల్లో పర్యటించి కూలీల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో చేపలు, రొయ్యల చెరువుల వల్ల పనులు లేకపోవడంతో మహిళలంతా ఉపాధి పనులపైనే ఆధారపడి ఉన్నారన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకునేందుకు వ్యవసాయ కార్మికులంతా ఐక్యంగా పోరాడాలన్నారు. కార్యకర్తలు పి.నాగేశ్వరరావు, కె.విజయ, పి.లక్ష్మి, ఎస్.మహాలక్ష్మి పాల్గొన్నారు.



కలిదిండి : మూలలంకలో..

ఎవరి అంచనాలు వారివే..!

ఎగ్జిట్‌పోల్స్‌లో కొన్ని కూటమికి, మరికొన్ని వైసిపికి అనుకూలం

రెండు జిల్లాల్లో 10 స్థానాల వరకూ టిడిపి కూటమికే అంటూ అత్యధిక సర్వేలు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికల పర్వం ముగిసింది. దీంతో శనివారం సాయంత్రం 6.30 గంటల తర్వాత విడుదల చేసిన ఎన్నికల ఎగ్జిట్‌పోల్స్ సర్వత్రా ఉత్కంఠ రేపుతున్నాయి. రాష్ట్రంలో ప్రభుత్వ ఏర్పాటుకు సంబంధించి పలు సర్వేలు టిడిపి కూటమికి అనుకూలంగా, మరికొన్ని వైసిపికి అనుకూలంగా వెల్లడవ్వడం విశేషం. దీంతో ఏ పార్టీ అధికారంలోకి వస్తుందనే ఉత్కంఠ నెలకొంది. ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాలో 14 అసెంబ్లీ స్థానాలు ఉండగా పదికిపైగా స్థానాలు టిడిపి కూటమి గెలుపొందే అవకాశం ఉన్నట్లు సర్వేలు తేల్చాయి.

సర్వేల అనంతరం బెట్టింగుల జోరు మరింత పెరిగింది. ఎగ్జిట్ పోల్స్‌లో వాస్తవమెంతో తేలాలంటే ఈ నెల నాలుగో తేదీ వరకూ వేచిచూడాలని రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు.

ఎస్‌పిచే భద్రతా ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి - ఏలూరు స్పోర్ట్స్

ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్‌పి మేరీప్రశాంతి శనివారం పరిశీలించారు. కౌంటింగు జరిగే సిఆర్‌రెడ్డి ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణం లోపల, వెలుపల ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్‌పై అధికారులతో సమీక్షించారు. ఇంజినీరింగ్ కాలేజీ ప్రాంగణంలో కలియతిరిగి పార్కింగ్ స్థలాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. సిఆర్‌ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలోకి వెళ్లేందుకు, వచ్చేందుకు ఎంట్రీ, ఎగ్జిట్ దారులు మినహా మిగిలిన మార్గాలేవీ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఇంజినీరింగ్ కళాశాల ప్రహరీ లోపల, వెలుపల భద్రతను సమీక్షించారు. ప్రహరీకి రెండు వైపులా రాళ్లు, కట్టెలు లేకుండా చూడాలని ఆదేశించారు. ప్రహరీ దూకి ఎవరూ రాకుండా నిరంతర పహారాతోపాటు ఫెన్సింగ్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎస్‌పి వెంట పోలీసు అధికారులు సుప్రజ, జి.స్వరూపారాణి, ఎన్ఎస్ఎస్.శేఖర్, మల్లేశ్వరరావు, ఆదిప్రసాద్, ఇ.శ్రీనివాసులు, కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.



అధికారులకు సూచనలిస్తున్న ఎస్‌పి మేరీప్రశాంతి

కౌంటింగ్ సజావుగా జరిగేందుకు సర్వం సిద్ధం

ఓట్ల లెక్కింపునకు సుమారు వెయ్యి మంది సిబ్బంది

కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రసన్నవెంకటేష్



ప్రజాశక్తి - ఏలూరు

జిల్లాలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా, సమర్ధవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రసన్నవెంకటేష్ తెలిపారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు ఓట్ల లెక్కింపు కేంద్రాలు సిద్ధం చేశామన్నారు. ఈ నెల నాలుగో తేదీన ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిర్వహించే సరిసి ఆర్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేశామన్నారు. ఇవిఎంలు భద్రపరచిన స్ట్రాంగ్ రూమ్‌లకు ఏవిధమైన మూడంచెల భద్రత ఏర్పాట్లు చేశామో అదే రీతిలో కౌంటింగ్ కేంద్రాల్లో భద్రతా ఏర్పాట్లు చేశామని చెప్పారు. పోలింగ్ ప్రక్రియ అంతా ప్రశాంత వాతావరణంలో జరగడంతో పాటు ఓటర్ టర్నౌట్ కూడా పెరిగిందన్నారు. స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల్లో 24/7 సీసీ కెమెరా నిఘా ఉందన్నారు. జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి పార్లమెంట్, అసెంబ్లీ కలిసి ఓట్ల లెక్కింపునకు 28 టేబుల్స్ చొప్పున ఏర్పాటు చేశామన్నారు. ప్రతి ఇవిఎంల ఓట్ల లెక్కింపు సుమారు 20 నిమిషాల సమయం పడుతుందని అంచనా వేస్తున్నామన్నారు. ఈ విధంగా 16 నుంచి 21 రౌండ్లలో ఆయా నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు ఉండవచ్చన్నారు. జిల్లాలో సుమారు 17,500 పోస్టల్ బ్యాలెట్లను మూడు రౌండ్లలో పూర్తి చేసేందుకు మూడు టేబుల్స్‌ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఓట్ల లెక్కింపు కోసం సుమారు వెయ్యి మంది సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. ఇవిఎంలలో ఓట్ల లెక్కింపు మధ్యాహ్నం మూడు గంటల నుంచి నాలుగు గంటలలోపు పూర్తి కాగలదని అంచనా వేశామని, అదే విధంగా పోస్టల్ బ్యాలెట్ తుది ఫలితాలు సాయంత్రం ఐదు నుంచి ఆరు గంటల మధ్య పూర్తి కావచ్చన్నారు. ప్రతి ఓట్ల లెక్కింపు టేబుల్ వద్ద కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి మైక్రో అబ్జర్వర్‌గా ఉంటారని, అదే విధంగా ఆయా అభ్యర్థుల తరపున కౌంటింగ్ ఏజెంట్లు ఉంటారన్నారు. పారదర్శకంగా, సజావుగా ప్రశాంత వాతావరణంలో ఓట్ల లెక్కింపు పూర్తి చేసేందుకు సమర్ధవంతంగా ఉన్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రస్తుతం 144 సెక్షన్ అమల్లో ఉందని, కౌంటింగ్ కేంద్రం పరిధిలో నో ఫ్లై జోన్‌గా నిషేధ ఆజ్ఞలు అమల్లో ఉన్నాయని చెప్పారు. కౌంటింగ్ హాలులోకి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ డివైజ్‌లు అనుమతించేది లేదని ఆయన స్పష్టం చేశారు. విజయోత్సవ ర్యాలీలపై నిషేధ ఆజ్ఞలు ఉన్నాయన్నారు. ఇందుకు సంబంధించిన అన్ని అంశాలను నియోజకవర్గ స్థాయిలో సంబంధిత ఆర్‌ఒలు, పార్లమెంట్ స్థాయిలో తాము, రాజకీయ పక్షాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి చెప్పామని తెలిపారు. బాణసంచా రవాణా, తయారీ, వినియోగంపై నిషేధ ఆజ్ఞలు విధించామన్నారు. కౌంటింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత కూడా జిల్లా వ్యాప్తంగా ప్రశాంత వాతావరణం కొనసాగేందుకు అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. పోటీలో ఉన్న అభ్యర్థులు, వారి ఏజెంట్లు, కౌంటింగ్ సిబ్బంది, అధికారులు, కౌంటింగ్ కేంద్రం లోపలికి వెళ్లే సూచిక బోర్డులు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఆయా నియోజకవర్గాల ఓట్ల లెక్కింపునకు సంబంధించి పోలింగ్ కేంద్రాలు ఎక్కువగా ఉన్న పోలవరం, నూజివీడు, నియోజకవర్గాల్లో సుమారు 21 రౌండ్లు, ఉంగుటూరు, ఏలూరు సుమారు 16 రౌండ్లు, కైకలూరు సుమారు 17, దెందులూరు సుమారు 18, చింతలపూడి సుమారు 20 రౌండ్లు ఉండవచ్చని తెలిపారు.

ఓట్ల లెక్కింపునకు పకడ్బందీ ఏర్పాట్లు

నూజివీడు రిటర్నింగ్ అధికారి వై.భవానిశంకరి



ప్రజాశక్తి - ముసునూరు

సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపునకు సంబంధించి పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు నూజివీడు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి వై.భవానీశంకరి తెలిపారు. ఆమె ప్రజాశక్తితో మాట్లాడుతూ ఏలూరు సిఆర్‌రెడ్డి కళాశాల ప్రాంగణంలో ఈ నెల 4వ తేదీన నూజివీడు నియోజకవర్గ ఓట్ల లెక్కింపు జరుగుతుందన్నారు. నియోజకవర్గ పరిధిలోని 286 పోలింగ్ కేంద్రాల్లో 1,18,104 మంది పురుష ఓటర్లు, 1,20,867 మంది మహిళా ఓటర్లు, ఇతరులు ఆరుగురు మొత్తం 2,38,104 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని వివరించారు. ఈ నెల 4వ తేదీన ఉదయం 7.59 గంటల వరకూ సర్వీస్ ఓట్లను స్వీకరించి వాటినీ లెక్కింపులో పరిగణనలోకి తీసుకుంటామన్నారు. ఇవిఎంల్లో ఓట్ల లెక్కింపునకు 14 టేబుళ్లను సిద్ధం చేయనున్నామన్నారు. ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని, 8.30 గంటల నుంచి ఇవిఎంల్లో ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని తెలిపారు. నియోజకవర్గంలో చాట్రాయి మండలంలోని కృష్ణారావుపాలెంలోని పోలింగ్ బూత్ నెంబరు.1 నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందన్నారు. చాట్రాయి మండలం ముగిశాక, ముసునూరు, ఆగిరిపల్లి, నూజివీడు మండలాల్లో ఓట్ల లెక్కింపు చేపడతారని, చివరిగా నూజివీడు టౌన్‌లోని ఓట్లు లెక్కిస్తారని వివరించారు. కౌంటింగ్ సందర్భంగా రాజకీయ పార్టీల నేతలు, అభ్యర్థులు ప్రశాంత వాతావరణానికి సహకరించాలని కోరారు.

చిట్‌చాట్

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

సిఐ సుభాష్ : నారాయణపురంలో 'మాబ్ ఆపరేషన్' మాక్ డ్రిల్



ప్రజాశక్తి - ఉంగుటూరు

సార్వత్రిక ఎన్ని కలు, కౌంటింగ్ నేపథ్యంలో ఏవైనా అవాంఛనీయ సంఘటనలు, హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్న సమయంలో అల్లరి మూకలను చెదరగొట్టడానికి మాబ్ ఆపరేషన్ మాక్ డ్రిల్ ముఖ్య ఉద్దేశమని నిడమర్రు సిఐ ఎంవి.సుభాష్ అన్నారు. ఎస్‌పి మేరీప్రశాంతి ఆదేశాలపై నారాయణపురంలో, సివిల్, ఎఆర్ పోలీసులు, మాబ్ ఆపరేషన్-మాక్ డ్రిల్ శనివారం నిర్వహించారు. విధ్వంసానికి పాల్పడుతున్న సందర్భాల్లో సమయస్ఫూర్తితో వ్యవహరిస్తూ, జన సమూహాలను నియంత్రించి శాంతిభద్రతలను ఎలా నియంత్రించాలన్న వాటిపై మాబ్ ఆపరేషన్ మాక్ డ్రిల్ ముఖ్య ఉద్దేశాన్ని సిబ్బంది వివరించారు. తొలుత ఓ వైపు ప్లకార్డులు చేతపట్టిన ఆందోళనకారులు, అల్లరి మూకలు మరోవైపు వారిని ఎదుర్కొనేందుకు సిద్ధమైన పోలీసులు జన సమూహాలను కంట్రోల్ చేసేందుకు మొదటగా హెచ్చరికలు వినకపోతే ఉన్నతాధికారుల అనుమతితో భాష్పవాయువు ప్రయోగించడం, ఆ తర్వాత ఫైర్ డిపార్ట్‌మెంట్ వారితో వాటర్ కెనాన్ వారిపై ప్రయోగించడం, లాఠీ ఛార్జీ చేపట్టడం, ప్లాస్టిక్ పెల్లెట్స్ ఫైరింగ్ చేయడం అప్పటికీ పరిస్థితి అదుపులోకి రాకపోతే ఫైరింగ్ చేయడం వంటివి డెమో ద్వారా ప్రదర్శించారు. మాబ్ ఆపరేషన్ మాక్ డ్రిల్ ముఖ్య ఉద్దేశం శాంతి భద్రతలకు విఘాతం కలిగినప్పుడు, ఘర్షణలు తలెత్తినప్పుడు శాంతిభద్రతలను పరిరక్షించడానికి పోలీస్ శాఖ ఎలా వ్యవహరిస్తుంది? ఘర్షణలకు పాల్పడిన వారిపై ఏవిధంగా చర్యలు తీసుకుంటారు? అనే దాని గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు నిర్వహించినట్లు చెప్పారు. నాలుగో తేదీన జరుగుతున్న ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా, కౌంటింగ్ ముగిసిన అనంతరం ఎక్కడైనా అవాంఛనీయ ఘటనలకు, ఘర్షణలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చేబ్రోలు ఎస్ఐ మణికుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

టిఎన్ఎన్ఎ అవార్డుకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి - ఏలూరు

భారత యువజన సర్వీసుల, క్రీడల మంత్రిత్వ శాఖ నుంచి 2023 సంవత్సరానికి టెన్సింగ్ నార్గే జాతీయ సాహస అవార్డు (టిఎన్ఎన్ఎఎ) కోసం ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు కోరుతున్నామని యువజన సర్వీసుల శాఖ సెట్ వెల్ ముఖ్య కార్యనిర్వహణాధికారి ఎండి హెచ్.మెజరాజ్ శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ అవార్డు కోసం నాలుగు కేటగిరీల్లో భూమిపై, నీటిపై (నావికాసంబంధమైన), వాయు విన్యాస సంబంధమైన సాహసాల్లో అత్యుత్తమ విజయం సాధించినవారి నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు చెప్పారు. సాహస క్రీడల్లో అంకిత భావంతో నైపుణ్యాన్ని ప్రదర్శించిన వ్యక్తులకు జీవితకాల సాఫల్యం కింద కూడా అవార్డును బహూకరిస్తారన్నారు. ఈ అవార్డు టెన్సింగ్ నార్గే ప్రతిమ, ధృవపత్రం, బ్లేజర్/శారీ, రూ.15 లక్షల నగదు బహూకరిస్తారని, ఒకే కేటగిరికి సంబంధించి ఒకే వ్యక్తికి రెండో పర్యాయం ఈ అవార్డు ఇవ్వరన్నారు. ఈ అవార్డు అర్జున అవార్డుకు సమానంగా ఉంటుందని, విజయం సాధించిన వారికి అర్జున అవార్డు ఇచ్చే సమయంలోనే భారత ప్రభుత్వంతో బహుకరించనున్నట్లు చెప్పారు. ఈ అవార్డు కోసం ఈ నెల 16వ తేదీ లోగా http://awards.gov.in పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

ఆహ్లాదంగా వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరం

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

జిల్లా కేంద్ర గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరం (సమ్మర్ క్యాంప్) చాలా ఆహ్లాదంగా సాగుతుంది. విద్యార్థులు చాలా ఉత్సాహంగా పాల్గొంటున్నారు. శనివారం రిసోర్స్‌పర్సన్ డి.శ్రీవల్లి విద్యార్థులతో పుస్తక పఠనం చేయించారు. రకరకాల ఆధ్యాత్మిక కథలు, జనరల్ నాలెడ్జ్ పుస్తకాలు, నీతి కథలు చదివించారు. చదివిన పుస్తకాల ఆధారంగా రిసోర్స్ పర్సన్ క్విజ్ రూపంలో ప్రశ్నలు అడిగారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా జవాబులు ఇచ్చారు. అనంతరం చిన్నారులతో యోగాతో కూడిన సరదా గేమ్స్ ఆడించారు. నేనూ ఒక చెట్టును అంశంపై చిన్నారులతో నాటిక ప్రదర్శనలో శిక్షణ ఇచ్చారు. డ్రాయింగ్ టీచర్, రిసోర్స్ పర్సన్ కె.శంకర్ విద్యార్థులకు రకరకాల డ్రాయింగ్స్ వేసి వాటిలోని మెళకువలు నేర్పించారు. మధ్యలో విద్యార్థులందరికీ స్నాక్స్, చల్లటి పానీయాలను ఇచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జి.కళ్యాణి, కె.మహేంద్ర, ఎం.ప్రాంతికుమార్, జిల్లా కేంద్ర గ్రంథాలయం సిబ్బంది సందీప్‌కుమార్, ఎండి ఎ అస్లాం పాషా, బివిఎస్.లక్ష్మి, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వంటల తయారీదారులకు అవగాహన

ప్రజాశక్తి - భీమడోలు

మధ్యాహ్న భోజన పథకం అమలులో భాగంగా వంటల తయారీ దారులకు, వారి సహాయకులకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన అవగాహనా సదస్సు సేవలను వినియోగించుకోవాలని మధ్యాహ్న భోజన పథకం జిల్లా సమన్వయకర్త గౌస్ మొహిద్దీన్ కోరారు. భీమడోలు హైస్కూల్ కేంద్రంగా శనివారం భీమడోలు మండల స్థాయిలో మధ్యాహ్న భోజన పథకపు వంటల తయారీదారులు, వారి సహాయకులకు అవగాహన సదస్సు, వంటల తయారీలో మెళకువలు, వంటలను పోషక విలువలతో, రుచికరంగా తయారు చేసే విషయమై పోటీలను నిర్వహించారు. కార్యక్రమానికి మండల విద్యాధికారి-1 ఇ.శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మధ్యాహ్న భోజన పథకం జిల్లా సమన్వయకర్త మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకాన్ని పటిష్టంగా అమలు చేయడంలో బాధ్యులు భాగస్వాములు కావాలని కోరారు. మధ్యాహ్న భోజన పథకపు వంటల తయారీ మాస్టర్ ట్రైనర్ జయమ్మ భోజనాలు, ఇతర పదార్థాల తయారీ గురించి వంటల తయారీదారులకు శిక్షణ ఇచ్చారు. పథకపు శానిటేషన్ కో-ఆర్డినేటర్ మాట్లాడుతూ వంటలు తయారు చేసే వారు వంటగదిలో పాటు, వాటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఆరోగ్య పరిశుభ్రత నియమాలను పాటించాలని కోరారు. ఎంఇఓ-2 భాస్కర కుమార్ మాట్లాడుతూ వంటల తయారీదారులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడంతో పాటు, వంటల తయారీలో నాణ్యత ప్రమాణాలను అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న భీమడోలు ఫైర్ ఆఫీసర్ నాగరాజు మాట్లాడుతూ వంటల తయారీదారులు అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. దీంతో పాటు అగ్ని ప్రమాదాలు చోటు చేసుకున్నప్పుడు వాటి అదుపునకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. అనంతరం జిల్లా అధికారులు వంటల తయారీదారులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా తయారుచేసిన పదార్థాలను పరిశీలించి రుచి చూశారు. ఉత్తమ వంటలను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పిలు సత్యప్రసాద్, రమణ, రాధాకృష్ణ, సుమలత, రామకృష్ణ పాల్గొన్నారు.

నరసింహారావు కుటుంబసభ్యులకు పరామర్శ

ప్రజాశక్తి - కలిదిండి

టిడిపి సీనియర్ నాయకులు, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ పోకల నరసింహారావు (84) ఇటీవల మృతి చెందారు. మండలంలోని భాస్కరరావుపేటలోని ఆయన నివాసంలో ఆయన చిత్రపటానికి టిడిపి కైకలూరు నియోజకవర్గ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు, కో కన్వీనర్ తేరా రమేష్, టిడిపి రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి అంగ్రాజు శ్రీనివాసరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన కుమారులు పోకల ప్రసాద్, జోగారావును పరామర్శించారు. వారితో పాటు దుగ్గిరాల చంద్రశేఖర్, రాజనాల మణికంఠ, అక్కల వెంకటాచలం, ఇమ్మానేని చంద్రశేఖర్, కోకా కృష్ణ పాల్గొన్నారు.

లా అండ్ ఆర్డర్ ప్రజలందరికీ రక్షణగా ఉండాలి

జనసేన ఏలూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి రెడ్డి అప్పలనాయుడు

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

ఈ నెల నాలుగో తేదీన జరిగే కౌంటింగ్ సందర్భంగా ఎక్కడ ఏ విధమైన అసౌకర్యం కలగకుండా, గొడవలు గాని, భయానక వాతావరణం లేకుండా ఎలక్షన్ కమిషన్, పోలీసు యంత్రాంగం చాలా క్రమశిక్షణతో బాధ్యతగా తమ వంతు చర్యలు తీసుకుంటున్నారని, అందుకు జనసేన పార్టీ నుంచి అందరూ కూడా పూర్తిగా సహకరించాలని జనసేన ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాల అధికార ప్రతినిధి, ఏలూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి రెడ్డి అప్పలనాయుడు సూచించారు. లా అండ్ ఆర్డర్ ప్రజలందరికీ రక్షణగా ఉండాలన్నారు. ముఖ్యంగా జనసేన నాయకులందరూ కూడా క్రమశిక్షణతో ఉండాలన్నారు. గెలుపు అనంతరం విజయోత్సవ ర్యాలీలు, బాణసంచా కాల్చడం ఎన్నికల కమిషన్ నియమ నిబంధనల ప్రకారం విరుద్ధమన్నారు. నాయకులు, కార్యకర్తలు సంయమనం పాటించి క్రమశిక్షణతో ఉండాలన్నారు.

నేరాలు - ఘోరాలు

ఆగి ఉన్న లారీని ఢీ కొన్న ఆటో

ఒకరు మృతి, పలువురికి గాయాలు

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

ఆగి ఉన్న లారీని ఆటో వెనుక నుంచి ఢీ కొట్టడంతో ఒకరు మృతి చెందగా ఐదుగురు గాయాలైన ఘటన జీలుగుమిల్లి శివారు సబ్‌స్టేషన్ సమీపంలో జాతీయ రహదారిపై శనివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... తెలంగాణ రాష్ట్రంలోని అశ్వారావుపేట మండలం అనంతారం గ్రామానికి చెందిన దాసరి రాంబాబు కుటుంబసమేతంగా ఆటోలో శనివారం ఉదయం ద్వారకా తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లి తిరిగి వారి స్వగ్రామానికి బయలుదేరారు. ఈ క్రమంలో ఆటో జీలుగుమిల్లి సబ్‌స్టేషన్ సమీపంలో జాతీయ రహదారిపై ఆగి ఉన్న లారీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న ఆరుగురిలో ఐదుగురు గాయాలపాలయ్యారు. క్షతగాత్రులను స్థానికులు అశ్వారావుపేట ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం ఖమ్మం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో దాసరి రాంబాబు (65) మృతి చెందారు.

78 మద్యం సీసాలు స్వాధీనం

ఇద్దరు అరెస్టు

ప్రజాశక్తి - నూజివీడు

వేర్వేరు చోట్ల ఇద్దరు వద్ద నుంచి మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఇబి పోలీసులు తెలిపారు. ఎస్ఇబి సిఐ వెంకటరమణ తెలిపిన వివరాల ప్రకారం... మద్యం విక్రయిస్తున్నట్లు సమాచారం మేరకు ఎస్ఇబి పోలీసులు శనివారం పలు గ్రామాల్లో దాడి చేశారు. ఈ దాడిలో ఇద్దరి వద్ద మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. నూజివీడు పోలీస్ సర్కిల్ పరిధిలోని చాట్రాయి మండలం కోటపాడు గ్రామానికి చెందిన లక్ష్మి అనే మహిళ వద్ద 48 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. నూజివీడు మండలం తుక్కులూరు దిగవల్లి గ్రామానికి చెందిన పోతురాజు వద్ద 30 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరిని అరెస్టు చేసినట్లు చెప్పారు.

పొగాకు తోటల్లో పచ్చాకు మాయం

పోలీసులకు రైతుల ఫిర్యాదు

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

మండలంలోని ములగలంపల్లి గ్రామంలో పొగాకు రైతులకు చెందిన వ్యవసాయ భూముల్లోని పంటచేల నుంచి పచ్చాకును తీసుకొచ్చి తుమ్మ పొగాకును అదే గ్రామానికి చెందిన వేరే ఓ రైతు కొంటున్నాడని శనివారం సాయంత్రం పలువురు రైతుల నుంచి ఫిర్యాదు వచ్చినట్లు ఎస్ఐ వి.చంద్రశేఖర్ తెలిపారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... కొన్ని రోజులుగా ములగలంపల్లి గ్రామంలో రాత్రిళ్ళ స్థానిక గ్రామ రైతులకు చెందిన పొగాకు తోటల్లో పచ్చాకు మాయం అవుతుంది. దీంతో స్థానికులు పహారా కాయగా ఇద్దరు మహిళలను పట్టుకున్నారు. వారిని విచారించగా గ్రామానికి చెందిన గంటశాల గాంధీ అనే రైతుకు అమ్ముతున్నట్లు తెలిపారు. అక్కడికి వెళ్లి చూసేసరికి పచ్చాకు ఉండటంతో అతడిని నిలదీయగా అది తన తోట నుంచి తెచ్చిన ఆకు అని దబాయించడంతో కొంత సేపు ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది. ఈ ఘటనపై స్థానిక రైతులు కొంతమంది పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం మార్కెట్‌లో పొగాకుకు భారీ ధర పలుకుతుండడంతో దొంగలు రాత్రి వేళల్లో పచ్చాకును తస్కరించి దగకు కొనుగోలు చేసే రూ.లక్షల్లో ఆదాయం సమకూర్చుకుంటున్నారని స్థానిక రైతులు చెబుతున్నారు.

క్రమశిక్షణ, అత్యుత్తమ విద్యాబోధనే లక్ష్యం

శ్రీసుగణ జూనియర్, డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ రాజమణి


రాజమణి


శ్రీసుగణ జూనియర్, డిగ్రీ కళాశాల

ప్రజాశక్తి - కలిదిండి

ఉత్తమ క్రమశిక్షణ, అత్యుత్తమ విద్యాబోధనే తమ లక్ష్యమని శ్రీసుగుణ జూనియర్, డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ కారి రాజమణి అన్నారు. కార్పొరేట్‌కి ధీటుగా నూతన విద్యావిధానంతో ముందుకు సాగుతున్న మండలంలోని ఏకైక ప్రయివేట్ విద్యా సంస్థ అన్నారు. ఈ సందర్భంగా ఆమె ప్రజాశక్తితో మాట్లాడారు. గ్రామీణ స్థాయి ఫీజులతో కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తున్నామన్నారు. అంకితభావం, అనుభవం కలిగిన అధ్యాపక బృందంతో విద్యాబోధన చేస్తున్నామన్నారు. ఇంటర్ విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో ఎం సెట్ క్లాసులు, డిగ్రీ విద్యార్థులకు సిఆర్‌టి క్లాసులతో పాటు డిగ్రీ చివరి సంవత్సరంలో ప్లేస్‌మెంట్స్‌కు అవకాశం కల్పిస్తున్నామన్నారు. పరీక్షల్లో విద్యార్థులు చేసే తప్పిదాలను సరిదిద్దికునేలా క్రమం తప్పకుండా మోడల్ టెస్ట్స్ నిర్వహిస్తున్నామన్నారు. అత్యుత్తమ ఫలితాల సాధనకు ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు స్టడీ అవర్స్ ఏర్పాటు చేసి, సందేహాలను నివృత్తి చేస్తున్నామన్నారు. ఎంపిసి, ఎంఇసి, బైపిసి, సిఇసి, హెచ్‌ఇసి గ్రూపులను తెలుగు, ఇంగ్లీష్ మీడియంలోనూ అలాగే బిఎస్‌సి, బికాం, బిఎ గ్రూపులు శ్రీ సుగుణ కళాశాలలో నిర్వహిస్తున్నందున విద్యార్థులు సద్వినియోగం చేసుకో వాలన్నారు. మెరుగైన విద్యావిధానానికి కంప్యూటర్ ల్యాబ్, డిజిటల్ హాల్, జువాలజీ ల్యాబ్, బొటనీ ల్యాబ్‌లతో అధునాతన సౌకర్యాలు ఉన్నాయన్నారు. క్వాలిటీ థాట్స్ ఐటి బేస్డ్ కంపెనీ వారి సారథ్యంలో డిగ్రీ రెండో సంవత్సరం నుంచే సిఆర్‌టి క్లాసులతో పాటు డిగ్రీ మూడో ఏడాదిలో ప్లేస్‌మెంట్ నిర్వహిస్తున్నామన్నారు. సువిశాల, ప్రశాంత వాతావరణంలో విశాలమైన తరగతి గదులతో గత 12 ఏళ్ళుగా ఒకే యాజమాన్యంతో శ్రీ సుగుణ సంస్థ నిర్వహిస్తున్నందునే తల్లిదండ్రులు తమ పిల్లలను శ్రీ సుగుణలో చేర్చుతున్నారని చెప్పారు. విద్యార్థులపై వ్యక్తిగత శ్రద్ధ, తల్లిదండ్రులు అందిస్తున్న సహకారంతో పాటు శోధన, బోధన, సాధన శ్రీసుగుణ విజయానికి కారణాలని తెలిపారు. విద్యార్థుల సౌకర్యార్థం అన్ని రూట్లకు బస్సు సౌకర్యం ఉందన్నారు. మారిన నేటి విద్యావిధానానికి చిరునామాగా నిలుస్తూ స్ఫూర్తి దాయకమైన ప్రణాళికతో అద్భుత ఫలితాలు సాధిస్తూ, దిగ్విజయ బాటలో పయనిస్తున్న శ్రీ సుగుణ జూనియర్, డిగ్రీ కళాశాలలో విద్యార్థులను చేర్చి వారి ఉన్నత విద్యకు బాటలు వేయాలని కరస్పాండెంట్ కె.రాజమణి కోరారు.

గెలుపు ఎవరిదోపై చర్చోపచర్చలు

ప్రజల్లోనూ తీవ్ర ఉత్కంఠ

జోరుగా బెట్టింగులు

ప్రజాశక్తి - ముదినేపల్లి

సార్వత్రిక ఎన్నికలు ముగియడంతో ప్రజల్లో ఎవరు గెలుస్తారన్న చర్చలు తీవ్ర స్థాయిలో మండలంలో జరుగుతున్నాయి. మండలంలో ఏ గ్రామంలో చూసినా గెలుపోటములపై ప్రజల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. నియోజకవర్గ పరిస్థితి ఏమిటి, ఎవరు గెలుస్తారు, ఏ మండలంలో ఎవరికి మెజార్టీ వస్తుంది, పెరిగిన పోలింగ్ శాతం ఎవరికి మేలు చేస్తుంది, రాష్ట్రంలో ఏ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశం ఉంది అంశాలపై సర్వత్ర మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో జనం చర్చించుకుంటున్నారు. అలాగే ఏయే గ్రామాల్లో, ఏయే పోలింగ్ బూత్‌లో ఎన్ని ఓట్లు వచ్చాయి, ఎక్కడ మెజార్టీ ఉంది, ఎక్కడ తక్కువగా వస్తుందనే అంశాలపై సమీక్షలు నిర్వహిస్తున్నారు. కైకలూరు నియోజవర్గంలో వైసిపి, టిడిపి కూటమి నాయకులు బూత్‌ల వారీగా పోలింగ్ సరళిపై ఆరా తీస్తున్నారు. ఓట్ల లెక్కింపు మరో రెండు రోజులు మాత్రమే ఉండడంతో మండలంలో రాజకీయ బెట్టింగులు జోరందుకున్నాయి. ప్రధాన పార్టీల నాయకులు గెలుపుపై భారీగా పందేలకు దిగారు. ఈ నెల నాలుగో తేదీన ఫలితాలు బహిర్గతం కానున్న తరుణంలో పందేలు ఊపందుకున్నాయి. కైకలూరు నియోజకవర్గంలో బిజెపి ఎంఎల్ఎ అభ్యర్థి కామినేని శ్రీనివాస్, వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి దూలం నాగేశ్వరరావు ఎవరు గెలుస్తారన్న అంశం ఆసక్తిగా మారింది. దీంతో ఆయా పార్టీల నాయకులు, అభిమానులు రూ.లక్షల్లో పందేలు కాస్తున్నారు. బిజెపి ఎంఎల్ఎ అభ్యర్థి కామినేని శ్రీనివాస్ గెలుపుపై పెచ్చు పందేలు ఎక్కువగా కాస్తున్నారు. దీంతో ప్రధాన పార్టీల అభ్యర్థుల విజయావకాశాలపై మండలంలో ఎడతెగని చర్చలు జరుగుతున్నాయి. మండలంలో గతంలో ఏనాడు లేని విధంగా 90 శాతం పోలింగ్ జరగడంతో ఇది ఏ పార్టీకి లాభం కలిగిస్తుందన్న ఉత్కంఠలో నాయకులు ఉన్నారు. నియోజకవర్గ ఫలితంపై ముదినేపల్లి మండలంలో వచ్చే మెజార్టీ ప్రభావం తప్పక చూపిస్తుందన్న చర్చ రాజకీయ వర్గాల్లో జరుగుతోంది.

పొలాల్లో ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలి

చోరీలపై పోలీసుల ఉదాసీనత సరికాదు : చింతమనేని

ప్రజాశక్తి - ఏలూరు టౌన్

అటు ప్రభుత్వం, ఇటు విద్యుత్, పోలీస్ శాఖాధికారుల ఉదాసీనత వల్ల రైతులు ఎన్నో అవస్థలు ఎదుర్కొంటున్నారని, తక్షణమే సంబంధిత అధికారులు తగు చర్యలు చేపట్టాలని దెందులూరు మాజీ ఎంఎల్ఎ చింతమనేని ప్రభాకర్ జిల్లా విద్యుత్ శాఖ ఉన్నతాధికారులకు సూచించారు. పెదవేగి మండలం దుగ్గిరాలలోని ఆయన కార్యాలయంలో నియోజకవర్గంలోని పలు గ్రామాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు చింతమనేని ప్రభాకర్‌ని శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలువురు రైతులు చింతమనేని ప్రభాకర్‌ని కలిసి తమ సమస్యలు విన్నవించారు. ఇటీవల తమ పొలాల్లోని ట్రాన్స్‌ఫార్మర్లను దొంగలు అపహరించుకుపోయారని, వాటిపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసి ఎఫ్‌ఐఆర్ కాపీలను విద్యుత్ శాఖ అధికారులకు అందించి రోజులు గడుస్తున్నాయన్నారు. అయినా ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయకుండా తాత్సారం చేస్తున్నారని పలువురు రైతులు చింతమనేని ప్రభాకర్‌కు తెలిపారు. తన పొలంలో 25 హెచ్‌పి ట్రాన్స్‌ఫార్మర్ పోయిందని ఫిర్యాదు చేసి నెల గడుస్తున్నా కనీసం విద్యుత్ శాఖాధికారుల్లో స్పందన లేదని కొమ్మా చింతయ్య అనే రైతు తెలిపారు. దీంతో చింతమనేని ప్రభాకర్ జిల్లా విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. రైతుల పొలాల్లో దొంగలు పడి యధేచ్ఛగా ట్రాన్స్‌ఫార్మర్లు దొంగతనం చేస్తుంటే పోలీస్ శాఖ ఏం చేస్తుందని ప్రశ్నించారు. పోలీస్ శాఖ నిర్లక్ష్యం వల్ల ట్రాన్స్‌ఫార్మర్ల కొరత ఏర్పడి రైతులు ఇంతగా ఇబ్బందులు పడుతుంటే, ఆ ఘటనలపై పోలీస్ శాఖ వైఫల్యాలను ప్రస్తావిస్తూ విద్యుత్ శాఖ సిఎండి రాష్ట్ర డిజిపికి లేఖ రాయాలని చింతమనేని ప్రభాకర్ సూచించారు. విద్యుత్ శాఖా మంత్రి నిద్రపోతున్నారని, అధికారులు కూడా ఉదాసీనత వ్యవహరిస్తే రైతుల సమస్యలు ఎలా పరిష్కారమవుతాయన్నారు. ఇది రైతులకు అత్యంత కీలక సమయమని, నారుమళ్లు వేసే సమయంలో రైతులు తమ పొలాలకు ట్రాన్స్‌ఫార్మర్లు లేక ఎంతో ఇబ్బంది పడుతున్నారన్నారు. సత్వరమే రైతులకు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసేవిధంగా ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని చింతమనేని ప్రభాకర్ జిల్లా విద్యుత్ శాఖ ఉన్నతాధికారులను కోరారు. ఈ సందర్భంగా తమ సమస్యలపై సత్వరమే స్పందించిన చింతమనేని ప్రభాకర్‌కు రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

ప్రజాశక్తి - ఏలూరు టౌన్

ఏలూరు మండలంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయాన్నే హనుమాన్, రామాలయాలకు అధిక సంఖ్యలో యాత్రికులు పోటెత్తారు. ఏలూరు మండలంలో మొండికోడులో 20 అడుగుల ఆంజనేయుని విగ్రహాన్ని దర్శించుకోవడానికి ఉదయాన్నే అధిక సంఖ్యలో భక్తులు పోటెత్తారు. లంక గ్రామాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఏలూరు మండల పరిషత్ అధ్యక్షులు శ్రీనివాసరాజు, సంతోషిమాత ఫీడ్స్, నీడ్స్ అధినేత శ్రీకాంత్ వర్మ, పెద్దింట్లమ్మ ఆక్వా అధినేత సంతోష్ వర్మ, సుధీర్ వర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం మహా అన్న సమారాధన నిర్వహించారు. మాదేపల్లి, కోటేశ్వరదుర్గ పురం, ప్రత్తి కొల్లాంక, పైడిచింతపాడు ఆంజనేయ స్వామి క్షేత్రాల వద్ద భక్తులు బారులు తీరారు.

పోలవరం : హనుమాన్ జయంతి ఉత్సవాల సందర్భంగా పోలవరం మండలంలో పలుచోట్ల ఆంజనేయ స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోలవరంలో స్థానిక అభయాంజనేయ స్వామి ఆలయంలో పానకాలు, తీర్థప్రసాదాలు వితరణ చేశారు. పోలవరం ప్రాజెక్టు హిల్ వ్యూపై ఉన్న అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు భారీ అన్నదానం నిర్వహించారు. గూటాల అభయాంజనేయ స్వామి, ప్రగడపల్లి ఆంజనేయ స్వామి ఆలయాల వద్ద ప్రత్యేక పూజలు తీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు.

పేదలకు దుప్పట్ల పంపిణీ

టి.నరసాపురం : మండలంలోని టి.నరసాపురం పంచాయతీలోని కృష్ణాపురం గ్రామంలో పంచముఖ హనుమాన్ దేవాలయంలో బంజారా బజరంగీ భేరి కమిటీ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాన్ జయంతిని పురస్కరించుకుని పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం భారీ అన్న సమారాధన నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



ముసునూరు : నూజివీడు డివిజన్ పరిధిలోని నూజివీడు, ముసునూరు మండలాల్లోని పలు గ్రామాల్లో హనుమాన్ జయంతి వేడుకలు ఆయా గ్రామాల ఆంజనేయ స్వామి దేవాలయాల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఆయా దేవాలయాల పరిధిలో భారీ అన్న అన్నదాన కార్యక్రమాలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. నూజివీడు రూరల్ మండలం దేవరగుంట గ్రామ పరిధిలోని ఆంజనేయ స్వామి ఆలయ పూజా కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

భీమడోలు : పొలసానిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఆంజనేయ నగరం ఆవాస ప్రాంతంలో ఉన్న పురాతన ఆంజనేయస్వామి ఆలయంలో హనుమజ్జయంతి కార్యక్రమాలు శనివారం ప్రారంభమయ్యాయని నిర్వాహకులు గురజాల వెంకటేశ్వరరావు, నాగ దుర్గారావు తెలిపారు. కార్యక్రమాలు ఈ నెల ఏడో తేదీ వరకు కొనసాగుతాయన్నారు. ప్రతిరోజు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈనెల ఏడో తేదీన ఆలయం వద్ద అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

కలిదిండి : మండలంలోని కోరుకొల్లు నుంచి కలిదిండి మార్కెట్ యార్డ్ వరకు హనుమాన్ శోభాయాత్ర బైక్ ర్యాలీ నిర్వహించారు. ఆధ్యాత్మిక మహా మండలి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. సుమారు 200 మందికి పైగా ర్యాలీలో పాల్గొన్నారు.

వేలం ప్రకటన

మహారాజశ్రీ 7వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లా

EP No: 1769/2018 in ARB case No.KB/SF/65 of 2016

Between:
M/s. Sundaram Finance Ltd. ...Petitioner/Dhr
and
Mr. Kontala Venkateswara Rao
Mr. Badaravada Appalaraju
Mr. Kontala Uma Devi ...Respondents/JDR's

పై నెంబరు గ్రంథములో డిక్రీ బాకీ రాబట్టుకునే నిమిత్తం JDR-2 Mr. Badaravada Appalaraju గారి ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై కోర్టు వారి ఎదుట ది. 18-06-2024వ తేదీన బహిరంగ వేలం వేయబడును. ఆ రోజు ఉదయం 10.30 ని॥లకు శ్రీకోర్టు వారి ఎదుట హాజరు అయ్యి ఎవరైననూ వేలం పాటలో పాల్గొని స్థిరాస్తి వేలం పాటలో పాడుకొన వచ్చును.

షెడ్యూలు ఆస్థి వివరములు

The site in an extent of 117-00 Sq.yards out of Ac.0.24 Cents in R.S.No.56/16 of Bhimadole Village, Nearest D.No.14-128 vacant site of and Bhimadole Village, Bhimadole Panchayati, Bhimadole Mandal, Bhimadole Sub-Registry, West Godavari District, being bounded by:
East: Sunyamu
South: 10 feet road, 61
West: B.Appalarajus site 33 F
North: Houses of Gottapu Satyanarayana and other 67 F
Between the above boundaries vacant site in an extent of 117-00 Sq.yards with all easement rights etc.

Ameena Value: 25,00,000/-

B.J.Reddy, B.A. Reddy, Advocates, Eluru.
Place: Eluru
Date: 31-05-2024 Cell: 97032 34999

పేరు మార్పు

ఏలూరు జిల్లా, పడమర వీధి, కొత్త గంగానమ్మ గుడి వెనకాల, డోర్ నెం. 3సి-17-10/1కు చెందిన మీనంబాకం రామచంద్రరావు, S/o. జయరామ్ (లేటు) అను నా యొక్క పేరు **మీనంబాకం రామ్‌చంద్రరావు** (పాతది) పాస్‌పోర్టులో తప్పుగా ఉంది. పాస్‌పోర్టు నెంబర్ **E8433127.** కావున **మీనంబాకం రామచంద్రరావు** (కొత్త పేరు) ను పాస్‌పోర్టులో అన్ని డాక్యుమెంట్స్‌కి మార్చవలసిందిగా కోరుచున్నాను.

మీనంబాకం రామచంద్రరావు
S/o. జయరామ్
3సి-17-10/1, పడమర వీధి,
గంగానమ్మ గుడి వెనకాల, ఏలూరు జిల్లా

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, నర్సాపురం

E.P. No. 7/2020 in O.S. No. 203/2017

వేలం ప్రకటన

Between:
DHR: సత్తి అమ్మిరెడ్డి
Vs
JDR: రేవు సోమరాజు

పై నెంబరు దావాలో JDR కు సంబంధించిన స్థిరాస్తిని (1-9 సెంట్లు) సర్వే నెంబరు 245/6 గల చేపల చెరువును **ది. 18-6-2024వ తేదీన** నర్సాపురం శ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో వేలం వేయుదురు. గాన పత్రికా ముఖంగా తెలియజేయుచున్నాము.

స్థిరాస్తి షెడ్యూలు (చేపల చెరువు)

An extent of Ac. 1-09 cents of land (Prawn tank) in 245/6, situated at Kalipatnam, Pathapadu Panchayat, Mogalturu Mandal, Mogalthuru Sub-Registry, W.G.Dt. is bounded by:
EAST: Panta Bodi
SOUTH: Land belongs to Revu Nagamani
WEST: Murugu Bodi
NORTH: Land belongs to Koppadi Balakrishna
Within the above boundaries an extent of Ac. 1-09 cents of land (Prawn tank) along with drain water facilities and with all easementary rights and joint way etc.,

అమీనా వాల్యూ: రూ. 19,00,000/-
మార్కెట్ వాల్యూ: రూ. 14,17,000/-
DHR వాల్యూ: రూ. 3,00,000/-

MADDALA HARICHANDRUDU
Advocate, Bhimavaram

మహారాజశ్రీ నర్సాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. No. 142/2018

Between:
మండెల సత్యనారాయణ -వాది
మరియు
పడవల లలిత భ్రమరాంబ కుమారి వగైరా -ప్రతివాదులు

టు:
1వ ప్రతివాది: శ్రీమతి పడవల లలిత భ్రమరాంబ కుమారి, భర్త: లేటు శివన్నారాయణ, రామన్నపాలెం, మొగల్తూరు మండలం, ప॥గో॥జిల్లా.
2వ ప్రతివాది: శ్రీమతి వానపల్లి గీత, భర్త: చిరంజీవి పవన్‌కుమార్, గుంతకల్లు, అనంతపురం జిల్లా.
3వ ప్రతివాది: శ్రీ సత్య ఫైనాన్షియల్ సర్వీసెస్, లక్ష్మణేశ్వరం, Rep. by its Prop: మేకా శ్రీధర్ చౌదరి

పై నెంబరు దావాలో ప్రతివాదులైన మీకు ఎన్నిసార్లు కోర్టు ద్వారా దావా సమన్లు పంపించినను మీరు ఉద్దేశ్యపూర్వకంగా పుచ్చుకొనుట లేదు. కావున కోర్టు వారి ఉత్తర్వుల మేరకు మీకు తెలియజేయునది ఏమనగా, పై నంబరు దావా మీ హాజరు నిమిత్తం **ది. 27-6-2024 సం॥ తేదీ నాటికి కోర్టు వారు వాయిదా వేసియున్నారు.** పై నంబరు దావాలో మీకు ఏవిధమైన వాదన యున్ననూ సదరు తేదీన పై కోర్టు వారి ఎదుట **ఉదయం 10.30 ని॥లకు** స్వయంగా గాని, అడ్వకేటు వారి ద్వారా గాని హాజరై సంజాయిషీ తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

పోలిశెట్టి వీర వెంకట నారాయణస్వామి
నర్సాపురం అడ్వకేట్, నర్సాపురం, ప॥గో॥జిల్లా
ది.28-5-2024 సెల్: 9866094606

IN THE COURT OF THE HONBLE ADDL. CIVIL JUDGE (SENIOR DIVISION) ELURU, W.G.DIST.

I.A.No.483/2022 in O.S.No.51/2022

Between:
Kolusu Srisaka Mallikarjuna Rao ...Petitioner
&
Sunkara Sidhananda Anjaneyulu & Others ...Respondents
R1: Sunkara Sidananda Anjaneyulu, S/o.Kanaka Rao, R/o.D.No.5-21/8, Patamata, Vijayawada, Krishna Dist.
R2: Mangam Saraswathi Kumari, D/o.Trinath, R/o.D.No.3-176, Sunkaravari Thota, Venkatapuram Panchayathi, Eluru.
R4: Mangam Saraswathi Kumari, D/o.Trinatha Rao, R/o.Do.B-2/1, 6th ward Rama Colony, Eluru.
R5: Naidu Rama lakshmi, W/o.Nageswara vara prasad, R/o.D.No.7B-14-15, New Postal colony, Chataparu Road, Venkatapuram Panchayathi, Eluru.
R6: Mekala Nagamani, W/o.Satyanarayana, R/o.Do.6-19-18, Bavisettivaripeta, Eluru.
R9: Tadiparthi Koteswara Rao, S/o.Kantha Rao, R/o.Do.18-28-64/125, Chinaranganipalem Village, Bhimavaram Mandal, W.G.Dist.
R10.Jagarlamudi Siva Krishna, S/o.Nageswara Rao, R/o.D.No.3D-12-32, Arundatipeta, Padamaraveedhi, Eluru.
R12: Bale Vijaya Babu, S/o.Suryanarayana Raju, R/o.D.No.2-46, Chinaranganipalem Village, Bhimavaram Mandal, W.G.Dist.
R13: Anam Bhimaraju, S/o.Nageswar Rao, R/o.D.No.2-15-4, Madepalli Village, Eluru.
R14: Pachipala Veera Venkata Siva Satyanarayana, S/o.Krishna Rao, R/o.D.No.7-14-5/1, 39th Division, Tangellamudi, Eluru.
R16: Samudarala leela Maheswara Rao, S/o.Venkata Madhusudhan Rao, GPA Agent, R/o.R.R.Peta, Eluru.

పై నెంబరు దావాలో పై ప్రతివాదులకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున పై కోర్టు వారు R.1,R.2, R.4, R.5, R.6, R.9, R.10, R.12, R.13, R.14, R.16 ప్రతివాదులు అయిన మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా దావా నోటీసులు అమలు చేయుటకు ఆర్డరు వేసియున్నారు. పై దావా **ది.28.6.2024**వ తేదీ ఉదయం గం.10.30 ని॥కు శ్రీకోర్టుకు హాజరు అయి మీ ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేనియెడల దావా మీ పరోక్షమున విచారించబడును.
(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

ఎన్.వై.వి.ప్రసాద్, ఎన్.రాముడు
ఏలూరు అడ్వకేట్స్, ఏలూరు.
22-5-2024 సెల్: 7780194120

IN THE COURT OF THE HONBLE ADDL. CIVIL JUDGE (SENIOR DIVISION) ELURU, W.G.DIST.

I.A.No.659/2023 in O.S.No.33/2022

Between:
Methukumilli Rama Tulasi ...Petitioner
&
Marumudi Venkamma & Others ...Respondents
R10: Marumudi Raju, S/o.(Late) Venkateswara Rao, R/o.D.No.4-14, Madepalli Village, Eluru Mandal, Eluru Dist.
R11: Ammireddy Prasad, S/o.(Late) Nageswara Rao, R/o.D.No.9-149, Indira Nagar, Bapulapadu Village, Krishna Dist.

పై నెంబరు దావాలో పై ప్రతివాదులకు ఎన్నిపర్యాయములు నోటీసులు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున పై కోర్టు వారు R.10, R.11 ప్రతివాదులు అయిన మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా దావా నోటీసులు అమలు చేయుటకు ఆర్డరు వేసియున్నారు. పై దావా **ది.19.6.2024**వ తేదీ ఉదయం గం.10.30 ని॥కు శ్రీకోర్టుకు హాజరు అయి మీ ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేనియెడల దావా మీ పరోక్షమున విచారించబడును.
(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

ఎన్.వై.వి.ప్రసాద్, ఎన్.రాముడు
ఏలూరు అడ్వకేట్స్, ఏలూరు.
22-5-2024 సెల్: 7780194120

IN THE COURT OF THE HONBLE ADDL. JUDGE (SENIOR DIVISION) ELURU, W.G.DIST.

O.S.No.5/2022

Between:
Methukumilli Rama Tulasi ...Plaintiff
&
Sirangi Danayya & Others ... Defendant
D1: Sirangi Danayya, S/o.Galleb, R/o.Do.3-2-51, Sunkaravari Thota, Venkatapuram Panchayat, Eluru Rural Mandal, W.G.Dist.

పై నెంబరు దావాలో పై ప్రతివాదులకు ఎన్నిపర్యాయములు నోటీసులు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున పై కోర్టు వారు D.1 ప్రతివాదులు అయిన మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా దావా నోటీసులు అమలు చేయుటకు ఆర్డరు వేసియున్నారు. పై దావా **ది.28.6.2024**వ తేదీ ఉదయం గం.10.30 ని॥కు శ్రీకోర్టుకు హాజరు అయి మీ ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేనియెడల దావా మీ పరోక్షమున విచారించబడును.
(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

ఎన్.వై.వి.ప్రసాద్, ఎన్.రాముడు
ఏలూరు అడ్వకేట్స్, ఏలూరు.
22-5-2024 సెల్: 7780194120

IN THE COURT OF THE HONBLE ADDL. JUDGE (SENIOR DIVISION) ELURU, W.G.DIST.

I.A.No.39/2022 in O.S.No.5/2022

Between:
Methukumilli Rama Tulasi ...Petitioner
&
Sirangi Danayya & Others ...Respondent
R1: Sirangi Danayya, S/o.Galleb, R/o.Do.3-2-51, Sunkaravari Thota, Venkatapuram Panchayat, Eluru Rural Mandal, W.G.Dist.

పై నెంబరు దావాలో పై ప్రతివాదులకు ఎన్నిపర్యాయములు నోటీసులు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున పై కోర్టు వారు R.1 ప్రతివాదులు అయిన మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా దావా నోటీసులు అమలు చేయుటకు ఆర్డరు వేసియున్నారు. పై దావా **ది.28.6.2024**వ తేదీ ఉదయం గం.10.30 ని॥కు శ్రీకోర్టుకు హాజరు అయి మీ ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేనియెడల దావా మీ పరోక్షమున విచారించబడును.
(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

ఎన్.వై.వి.ప్రసాద్, ఎన్.రాముడు
ఏలూరు అడ్వకేట్స్, ఏలూరు.
22-5-2024 సెల్: 7780194120

IN THE COURT OF THE HONBLE ADDL. CIVIL JUDGE (SENIOR DIVISION) ELURU, W.G.DIST.

O.S.No.51/2022

Between:
Kolusu Srisaka Mallikarjuna Rao ...Plaintiff
&
Sunkara Sidhananda Anjaneyulu & Others ...Defendants
D1: Sunkara Sidananda Anjaneyulu, S/o.Kanaka Rao, R/o.D.No.5-21/8, Patamata, Vijayawada, Krishna Dist.
D2: Mangam Saraswathi Kumari, D/o.Trinath, R/o.D.No.3-176, Sunkaravari Thota, Venkatapuram Panchayathi, Eluru.
D4: Mangam Saraswathi Kumari, D/o.Trinatha Rao, R/o.Do.B-2/1, 6th ward Rama Colony, Eluru.
D5: Naidu Rama lakshmi, W/o.Nageswara vara prasad, R/o.D.No.7B-14-15, New Postal colony, Chataparu Road, Venkatapuram Panchayathi, Eluru.
D6: Mekala Nagamani, W/o.Satyanarayana, R/o.Do.6-19-18, Bavisettivaripeta, Eluru.
D9: Tadiparthi Koteswara Rao, S/o.Kantha Rao, R/o.Do.18-28-64/125, Chinaranganipalem Village, Bhimavaram Mandal, W.G.Dist.
D10.Jagarlamudi Siva Krishna, S/o.Nageswara Rao, R/o.D.No.3D-12-32, Arundatipeta, Padamaraveedhi, Eluru.
D12: Bale Vijaya Babu, S/o.Suryanarayana Raju, R/o.D.No.2-46, Chinaranganipalem Village, Bhimavaram Mandal, W.G.Dist.
D13: Anam Bhimaraju, S/o.Nageswar Rao, R/o.D.No.2-15-4, Madepalli Village, Eluru.
D14: Pachipala Veera Venkata Siva Satyanarayana, S/o.Krishna Rao, R/o.D.No.7-14-5/1, 39th Division, Tangellamudi, Eluru.
D16: Samudarala leela Maheswara Rao, S/o.Venkata Madhusudhan Rao, GPA Agent, R/o.R.R.Peta, Eluru.

పై నెంబరు దావాలో పై ప్రతివాదులకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున పై కోర్టు వారు D.1, D.2, D.4, D.5, D.6, D.9, D.10, D.12, D.13, D.14, D.16 ప్రతివాదులు అయిన మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా దావా నోటీసులు అమలు చేయుటకు ఆర్డరు వేసియున్నారు. పై దావా **ది.28.6.2024**వ తేదీ ఉదయం గం.10.30 ని॥కు శ్రీకోర్టుకు హాజరు అయి మీ ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేనియెడల దావా మీ పరోక్షమున విచారించబడును.
(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

ఎన్.వై.వి.ప్రసాద్, ఎన్.రాముడు
ఏలూరు అడ్వకేట్స్, ఏలూరు.
22-5-2024 సెల్: 7780194120